"వెళ్లు." ఫక్కున నవ్వాడతను అలా నవ్వినప్పుడు బుగ్గమీద పడిన సొట్ట బయటపడిన పన్నుమీద పన్ను అతను మరీ అందంగా కనిపిస్తున్నాడు. ఆమె రెప్ప వేయడం మరిచిపోయి అతనివైపు చూస్తూ తను పోగొట్టుకున్నదేమిటో అర్థం కాగానే మరింత బాధపడింది. కళ్లల్లో నీళ్లు పలచని తెరలా చేశాయి. దుఃఖాన్ని దిగమింగుతూంటే గొంతు పొలమారింది.

'దేనికి బాధ?' ఆమె హృదయంలో లేచిన ప్రశ్నకి అతను సమాధానం చెప్పసాగాడు.

'స్వేచ్ఛగా ఎగిరే దూదిపింజని నేను. సంసారం అనే తుమ్మచెట్టుకి చిక్కడి వ్యక్తిత్వాన్నీ, స్వతంత్రాన్నీ పోగొట్టుకోలేను. ఇక శరీరావసరాలంటావా? భగవంతుడి దయవల్ల.... నాకు నచ్చిన నన్నర్థం చేసుకున్న ఆడపిల్లలు యిక్కడ కూడా ఉంటున్నారు. వాళ్లకే 'లివింగ్ టుగెదర్', గురించి తెలుసు. ఇన్ని అవకాశాలున్నప్పుడు వేరే పెళ్లెందుకు చెప్పు?' అతను రాముడు కాదు...
మనిషి పేరు అమరేంద్ర.

# గెలుపు


'నగ్నంగా వున్న అతని ఛాతీమీద తర్జనితో అసంపూర్ణ చిత్రాలు గీస్తూండిపోయింది. అతను మోసగాడు కాదు. ముందే చెప్పేశాడు. విదేశాల్లో చెప్పుకునే 'ఒక నైట్ స్టాండ్' తమది. కేవలం ఒక్క రాత్రిలో తనని ఆకర్షించే దేమిటి? అతని అందమా? అతనేమిటో తెలుసుకుందామన్న కుతూహలమా?'

ఆమెకు జవాబు దొరికేలోగా అతని జీవితపు అధ్యాయంలోంచి నిష్క్రమించింది.

000

జీవితం పట్ల అతని దృక్పథం వేరు. క్షణభంగురమైన జీవితాన్ని సంపూర్ణంగా అనుభవించాలన్నది అతని సిద్ధాంతం. వైన్, వుమన్, వెల్త్ వుంటే తప్ప జీవితం మీద విక్టరీ సాధించలేము అనే సిద్ధాంతం... నమ్మకం...

అందమైనవాడు. ఆస్తిపరుడు. సంఘంలో హోదా వుంది. అందుకే ఆడపిల్లలు దీపపు పురుగుల్లా చేతి ఆజ్యాలకి ఆహుతైపోయేవాళ్లు. అదిగో అలాంటి సమయంలోనే ప్రవేశించింది. జెన్నీ.... జెన్నిఫర్ అనే ఆమె అతని జీవితంలోకి.



బార్‌లో ఒంటరిగా కూర్చుని విస్కీసిప్ చేస్తున్నాడు అమరేంద్ర. అలవోకగా తాకుతున్న చందనపు పరిమళం మనసుని తట్టిలేపి ఒంట్లో వున్న వెచ్చదనాన్ని పెంచేస్తూవుంటే నెమ్మదిగా తలెత్తాడు. అంతే. ఉమర్ ఖయాం సాకీ, చలం ప్రేయసీ, కృష్ణశాస్త్రి ఊర్వశి ఒక్కసారి కళ్లముందు కదిలారు. కళ్లు తెరుచుకున్న ద్వారాలై అవి దానంతట అదే లీలగా పలుకుతోంది. అంతటితో ఆగక ఆ మనసే అలవోకగా స్పృశించిన పిల్లగాలి తాకిడికి వికసించిన గులాబీ అయింది.

గంటి శ్రీరామచంద్రమూర్తి

జీవితంలో మొదటిసారి ఓ ఆడపిల్లని చూడగానే "కామం" కానీ మరేదో భావం కదిలిందతని మదిలో. అది ప్రేమంటే అతను ఒప్పుకోడు. అతని గుండె

క్షేత్రం అయి అనురాగం అనే బీజంపడి మొలకై మొహంమీదికి చిరునవ్వై వెలిగింది.

"ఇక్కడ కూర్చోవచ్చా"

'ఇట్స్ ఎ ప్లెజర్...' చిన్నగా నవ్వాడు.

ఆమె అతనికి ఎదురుగా కూర్చుని 'విస్కీ'కి ఆర్డర్ యిచ్చింది. అతనికి ఆశ్చర్యం వేసినా సభ్యతకాదని ఆమెవైపు చూడలేదు. ఆడవాళ్లు డ్రింక్ తీసుకోవడం అతనికి తెలియదని కాదు. కానీ ఒంటరిగా బార్‌కి రావడం.

ఆ పిల్ల అందరిలా లేదు. అనుకున్నాడు అతను.

'మీ పేరు? ఆమెని పరిచయం చేసుకోవాలంటే తహతహ కనిపించకుండా జాగ్రత్తపడ్డాడు.

ఆమె అల్లరిగా నవ్వింది. ఆ నవ్వు మనోహరంగా వుంది. తొలి మంచుపడిన నందివర్ధనంలా. ఒడ్డుతో గుసగుసలాడే అలల సంగీతంలా... క్రిందపడిన కాలి అందెల్లా... చెవిలో ప్రతిధ్వనిస్తోంది. అతను ఈలోకంలో లేడు... గుండె గమనం మరిచిపోయింది.

ఆమె మరోసారి నవ్వి 'అరగంట పరిచయానికి పేరు తెలుసుకుని ఏం చేస్తారు?' అని అడిగింది.

అతను చివ్వున తలెత్తాడు. 'సాన్నిహిత్యం నిమిషాల పరిచయంతోనే మొదలౌతుంది.'

'పరిచయం పెంచుకునే అగత్యం, సాన్నిహిత్యం చేసుకునే అవసరం నాకు లేవు! ఆమె 'విస్కీ' చేతిలోకి తీసుకుంది... ఆమెమాట తీరుకి అతని అహం దెబ్బతింది.. అతన్ని తిరస్కరించినవారు లేరని కాదు. కానీ వాళ్లందరూ సంప్రదాయపు గొలుసుల్లో పవిత్రపు విలువల్లో బందీలు. పెళ్లి తప్ప మరే పదానికీ ప్రాముఖ్యత ఇవ్వనివాళ్లు. కానీ ఈ అమ్మాయి.... స్వేచ్ఛా ప్రపంచంలో ఎగురుతున్న మైనా... అలాంటప్పుడు అభ్యంతరం దేనికి?

'మీకు అభ్యంతరం లేకపోతే నన్ను మాయింటివరకూ దింపేస్తారా? లేదూ పేరు చెబితేగానీ....' ఆమె మత్తుగా నవ్వింది.

కారు జూబిలీహిల్స్‌లో అధునాతనమైన బంగాళాముందు ఆగింది.

'జెన్నీ, జెన్నిఫర్,' అందామె కారు డోర్ వేస్తూ.

అతని మనసులో మల్లెల వర్షం కురిసినట్లయింది.

000

పదిహేనురోజుల తరువాత మళ్లీ కనిపించిందామ్మాయి. ఈసారి ఆమె వెంట ఓ అందమైన యువకుడున్నాడు. అతనితో మాట్లాడుతూ, గలగలా నవ్వుతూ అమరేంద్రని గమనించలేదు. జెన్నీ ఈర్ష్యతో మనసు భగ్గుమంది. చప్పున అక్కడినుంచి వెళ్లిపోయాడు.

నెలరోజుల తరువాత....

ఆమె అతనికి దగ్గరయింది. ప్రేమనిండిన కళ్లతో 'ఓ మాట అడగనా!' అంది. సమాధానంగా ఆమెని వలపు కౌగిలిలో బంధించాడు.

'అమర్... నీ దృష్టిలో నేను. అందరిలాంటి దాన్నేనా?' అతనామె పెదవుల్ని పెదవులతో మూయబోయాడు. ఆమె మొహం తిప్పుకుంది! ప్లీజ్ నాకు జవాబు కావాలి!

అతని షరతులన్నీ ఒప్పుకునే అతని జీవితంలోకి ప్రవేశించింది జెన్నీ... అందుకే పెళ్లి మాట ఎత్తలేదు. అయినా ఆమె కో వ్యక్తిత్వం వుంది. ఎదుటి వ్యక్తి తన గురించి హీనంగా ఆలోచిస్తే తట్టుకోగలదాతను?



'నువ్వంటే ప్రత్యేకమయిన అభిమానం జెన్నీ! అతను ఇంగ్లీషులో జవాబు చెప్పాడు. 'ఇటు నాతోరా....' ఆమెని అల్మైరా దగ్గరికి తీసుకువెళ్లాడు! ఈ ఇంట్లో ఒక్కరోజు మించి ఏ ఆడపిల్లా లేదు. ఇందులో నీ బట్టలు తప్ప మరే అమ్మాయివీ లేవు!

ఆమె కళ్లు తడిశాయి. అతనికి తనమీద ప్రేమ వుంది.

000

'ఇప్పుడు నాకు ఇరవై అయిదేళ్లు! జెన్ని అతని భుజంమీద చేయి వేసింది.'

'కానీ నువ్వలా కనిపించడం లేదు జెన్నీ... పదహారేళ్లంటే నమ్మచ్చు!' అతను జోక్ చేయలేదు.

ఆమె సీరియస్‌గా చెప్పింది. వయసు ఎక్కువగా వున్నా మరీ తక్కువగా వున్నా ప్రెగ్నెన్సీతో కాంప్లికేషన్స్ ఎక్కువ వుంటాయి!

'వ్హాట్?' అతను ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు. అప్రయత్నంగా అతనామె చేతుల్ని జరిపాడు.

'భయపడకు. నన్ను పెళ్లి చేసుకోమని అడగను? నా వాళ్లందరూ అమెరికాలో వున్నారు. అయినా నాకిక్కడే వుండిపోవాలని వుంది.'

అతను ఊపిరి పీల్చుకున్నాడు. 'నువ్వు తల్లివి కాబోతున్నావా?' ఆశ్చర్యం, ఆనందం.....

ఈసారి జెన్నీ ఆశ్చర్యపోయింది.

ఆమె అతని జీవితంలో... అడుగుపెట్టాక చాలా మారిపోయాడు. ఆమె స్వయంసిద్ధ అయి అతన్ని మార్చేసింది.

'మనం రేపే రిజిస్టర్డ్ మేరేజ్ చేసుకుందాం' అన్నాడతను ఊపిరితీసుకుంటూ.

ఆమె తెరలు తెరలుగా నవ్వింది. ముత్యాల్ని కుమ్మరించినట్లు. అంతలోనే గంభీరంగా

## ఐశ్వర్యకు జ్ఞానోదయం

సల్మాన్‌తో లవ్‌గేమ్ ఆడి ఆడి అలసిపోయినట్టుంది కాబోలు ఐశ్వర్య తన కెరీర్ గురించి సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇందుకోసం ముందుగా తన మాజీ సెక్రటరీ హరిసింగ్‌ను పిలిపించుకుంది. సల్మాన్ ప్రేమలో ఖైదీ అయినందుకు గాను అప్పట్లో సెక్రటరీని కూడా తొలగించింది. అతన్ని తీసేశాక సెక్రటరీ బాధ్యతలను ఐశ్వర్య తల్లే స్వయంగా చూసింది. పీకలలోతు దాకా ప్రేమలో ఇరుక్కుపోయిన ఐశ్వర్యకు సినిమాల్లో నటించడం ఇబ్బందిగా పరిణమించింది. ఇక లాభం లేదనుకుని తాను అడ్వాన్స్‌గా తీసుకున్న సినిమాలన్నీ ఇపుడు పూర్తి చేస్తోంది. మాజీ సెక్రటరీ సహాయంతో ఐశ్వర్య తిరిగి కెరీర్‌పై దృష్టి నిలిపింది. ఇపుడు నిర్మాతలను రప్పించడమే కాకుండా తన పారితోషికాన్ని కూడా తగ్గించుకుంటాననంటోంది. నిర్మాతలు దూరం కాకుండా ఉండడానికి ఇదోరకం ఎత్తుగడ కాబోలు.

జె.

మారిపోయింది. 'సారీ. నాకు పెళ్లంటే నమ్మకం లేదు. రెక్కలు బార్లా చాపి గాల్లో ఎగిరే తెల్లని పావురాయిని నేను. పంజరంలో చిక్కుకుపోవడం నాకు యిష్టంలేదు.

అప్పుడు గుర్తొచ్చింది అతనికి. ఒకరాత్రి తను ఇవే మాటలు చెప్పాడు. ఒక నైట్ స్టాండ్ అడిగిన ప్రశ్నకి.

'చెప్పానుగా నాకు స్వేచ్ఛగా వుండడం ఇష్టం అని... నువ్వు నేనంటే ఇష్టమనీ, అభిమానం అనీ, గోంగూరనీ ఇంకా ఎన్నో కబుర్లు చెప్పావు. కానీ నన్ను ప్రేమిస్తున్నానని ఒకనాడు కూడా అనలేదు. ఇక మూడోది... నీలాంటి తిరుగుబోతు తండ్రి, నాలాంటి 'ఫ్రీబర్డ్' తల్లీ వుంటే పుట్టబోయే పిల్ల జీవితం శూన్యం....


'అప్పుడప్పుడు పిల్లవాడిని చూసి వెళ్లచ్చు. వాడిని ఇక్కడే చదివిస్తాను.' అల్లరిగా అంది. ఆవేశంతో అతని పిడికిలి బిగుసుకుంది. 'చూడు. వాడి మీద నాకూ హక్కు ఉంది. నా కొడుకు 'బాస్టర్డ్'లా పెరగడం నాకిష్టం లేదు.

భుజం మీదున్న అతని చేతిని మృదువుగా తప్పించింది జెన్ని. 'హుం... నన్ను తట్టి కొట్టి బలవంతంగా పెళ్లి చేసుకుంటావా?' అతను నిర్ఘాంతపోయాడు. తేరుకునేసరికి ఆమె వెళ్లిపోయుంది.

000

జీవితంలో మొదటిసారి ఓ ఆడపిల్లకోసం ఎదురుచూశాడు అమర్. ఆమె రాలేదు. అతనే వెళ్లాడు.

'హల్లో! నవ్వుతూ పలకరించడం ఆమె అలవాటు. 'చూడు అమర్... నువ్వు తండ్రివని




ఎవరికీ చెప్పను... నమ్ము!'


అతను దెబ్బతిన్నట్లు చూశాడు. 'అరే అంత దిగాలుపడిపోతావేం అమరేంద్ర ఇప్పుడు కలిసే వున్నాం కదా!' అంది జెన్ని.

తోడుకోసం, పరిష్వంగం కోసం అలమటిస్తోంది అతని మనసు. 'స్వేచ్ఛ' అనే భ్రమ మొహమ్మొత్తింది. అమర్ నవ్వుకున్నాడు. ప్రకృతికి విరుద్ధంగా ఆలోచించడం ఎంత పొరబాటో అర్థం అయింది. క్రమంగా కళ్లల్లో నీళ్లు చేరుకున్నాయి.

'జెన్నీ 'కలిసి వుండడం అంటే ఇలా కాదు'.

'మరెలా?'

'నేను ఇంటికి వచ్చేసరికి నువ్వు ఎదురురావాలి? బాబుని ఇద్దరం ఆడించాలి. వాడు నన్ను 'నాన్నా' అని పిలవాలి. మన ఇద్దరి పెంపకంలో వాడు పెద్దవాడు కావాలి...'



'ఓయ్... ఓయ్ ఏమిటి సెంటిమెంటల్ డైలాగ్స్,' ఆమె అతని మాటల్ని పట్టించుకోలేదు. అతను నిశ్శబ్దంగా కదిలాడు.

'అమర్', ఆమె స్వరంలో మార్దవం అతన్ని కట్టేసింది.

'చెప్పు'

'బాబు పుట్టే వరకూ.... ఊహూ... పుట్టిన ఏడాదివరకూ కాదు.... ఎప్పటికీ నువ్వు మరో ఆడపిల్లవైపు కన్నెత్తి చూడకూడదు.'

ఆమె పరిచయం అతని బలహీనతని బలవంతంగా తోసేసింది. అతనే ఆడపిల్లనీ చూడలేదు.

ఆమె చెబుతోంది. 'సినిమాలూ షికార్లూ కలిసే చూడాలి. డ్రింక్స్‌కీ, సిగరెట్‌కీ కూడా గుడ్‌బై చెప్పాలి. ఆమె షరతుల్ని అతను వింటున్నాడు.

'లేకపోతే?'... అన్న ప్రశ్న అతనికి తట్టలేదు అన్ని నెలలు ... కలిసి బ్రతికినందుకు 'బంధం' బందీని చేస్తోంది.

'సరే', అన్నాడు అమర్.

'సరేనా' ఆమె కళ్లు పెద్దవయ్యాయి. ఆశ్చర్యంగా చూస్తూండిపోయింది.

'ఐ లౌ యూ జెన్నీ'

జెన్నీ మౌనంగా ఉండిపోయింది. స్నేహితురాలి పెళ్లిలో చూసిందతన్ని. అది మొదలు తరుచూ చూస్తూనే ఉంది. మనసూ అలాగే పారేసుకుంది. తండ్రిని రాయబారం పంపుతే ఫొటో కూడా చూడనన్నాడా పెద్దమనిషి. పట్టుదలలో కొన్ని నెలలు ప్రయత్నం చేసి అతన్ని తనవైపు తిప్పుకుందామె. సంప్రదాయాన్ని తాత్కాలికంగా వదిలి మధువు ముట్టుకుంది. సిగరెట్ తాగింది. జానకి జెన్నిఫర్ అయింది. తను గెలుస్తానన్న నమ్మకముందామెకి... ఓడిపోతే... ఆమెకా ఆలోచన ఎప్పుడూ రాలేదు. తనమీద, తన ప్రేమమీదా ఆ మాత్రం విశ్వాసం ఉంది.

'ఒక్కసారి మౌనవ్రతం పట్టావేమిటోయ్'.

ఆమె జవాబివ్వలేదు. అనురాగంతో అతన్ని అల్లుకుపోయింది. మాటలకి, వివరణకి; పోట్లాటలకీ ఎదర చాలా జీవితం వుంది మరి. ■

## రాజకీయ వలలో చిక్కని అమీర్‌ఖాన్

లగాన్‌తో పెరిగిన అమీర్ కీర్తిప్రతిష్ఠలను తమ ఓటుబ్యాంకులో ఖాతా చేసుకోవడానికి అన్ని రాజకీయపార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం రాజకీయనాయకులు అమీర్‌ను కలుసుకుని తమ పార్టీ తరఫున ప్రచారం చేయమని అభ్యర్థిస్తున్నారు. కాని అమీర్ మటుకు వారందరికీ సవినయంగా వచ్చినదారిని చూపిస్తున్నాడట. స్వయంగా ప్రధాని వాజ్‌పాయి తన రచనల ఆధారంగా రూపొందుతున్న మ్యూజిక్ వీడియోలో పనిచేయమని అడిగినా అమీర్ ససేమిరా అన్నాడట. అయితే ఈ వీడియోలో పనిచేయడానికి షారుక్‌ఖాన్ ఒప్పుకున్నాడు. కళను రాజకీయంతో జోడించడానికి ఇష్టపడని అమీర్‌ఖాన్‌ను నిజంగా అభినందించాలి.

జె